క్లుప్తంగా

నార్త్ జోన్ డీఎస్పీ కార్యాలయం మార్పు

మంగళగిరి: పట్టణంలోని రాజీవ్ సెంటర్‌లోని నార్త్ జోన్ డీఎస్పీ కార్యాలయాన్ని జాతీయ రహదారి పక్కన ఉన్న కొండపనేని టౌన్‌షిప్‌నకు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. కొండపనేని టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయంలో ప్రజలు తమ సమస్యలను రోజులో ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజలకు అధికారులు, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులోనే ఉంటారన్నారు. కార్యక్రమంలో నార్త్ జోన్ పరిధిలోని సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్కువ ఛార్జీలు విధించారని పసుపు రైతుల ఆవేదన



దుగ్గిరాల: తమను ప్రభుత్వం ఆదుకుంటామని చెప్పి పూర్తి మొత్తంలో నష్ట పరిహారం ఇవ్వకుండా.. పాక్షికంగా నగదు విడుదల చేయడంపై పసుపు రైతులు అసంతృప్తి చెందారు. దుగ్గిరాలలో మంగళవారం బాధిత పసుపు రైతులు తమ బాధను వ్యక్త పరిచారు. బాధిత పసుపు రైతు కొమ్మారెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. అగ్ని ప్రమాద సమయంలో 344 పసుపు బస్తాలు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేయగా.. ఒప్పందం ప్రకారం రావాల్సిన మొత్తం రూ.30 లక్షలు ఉండగా కేవలం రూ.10 లక్షలు మాత్రమే లెక్క చెబుతున్నారని వాపోయాడు. కార్యక్రమంలో రైతులు జాస్తి రామాంజనేయులు, కొంగర శేషుబాబు, అంకిరెడ్డి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి నగర పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ అలీంబాషా మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రానున్న రెండు, మూడు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. నగర పరిధిలో రత్నాల చెరువు, పావురాల కాలనీ, తాడేపల్లిలోని లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే నగర పాలక సంస్థలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 08645 295193, 7093912653 ద్వారా సహాయం పొందవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

రహదారిపై ట్రాఫిక్ జామ్

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సెంటర్ నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో పశువుల హాస్పటల్ వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై ఉన్న బ్రిడ్జిపై మంగళవారం రాత్రి ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎదురెదురుగా రెండు కార్లు వచ్చాయి. అది సింగిల్ బ్రిడ్జి కావడంతో కార్లలో ఉన్నవారు 'నువ్వు వెనక్కి వెళ్లాలంటే.. నువ్వే వెనక్కి వెళ్లాలంటూ వాదించుకున్నారు. సుమారు 15 నిమిషాల పాటు ఇద్దరూ వాదనలు పెట్టుకోవడంతో అటు బైపాస్‌రోడ్డు, ఇటు వైఎస్సార్ సెంటర్ వైపు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అరగంట తరువాత స్థానికులు కలుగజేసుకోవడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది.

ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ

దుగ్గిరాల: చిలువూరు గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు మంగళవారం దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్ నోటు పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం చేసే విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందించారు. గ్రామ సర్పంచ్ మాణిక్యం, ఎంపీటీసీ రోజా మరియమ్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

దొండపాడు(తాడికొండ): చిన్నారులు చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ సభ్యులు అన్నారు. తుళ్లూరు మండలం దొండపాడు గ్రామంలో చైతన్య బాలల పార్లమెంటు సభ్యులైన చిన్నారులు స్థానిక సమస్యలు గుర్తించి పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారుల్లో సమాజ సేవ, ఆత్మ విశ్వాసం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలతో వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పోతురాజు, సభ్యులు కె.ప్రకాష్, ఎస్.సతీష్, కె.జాషువ, కె.రవితేజ, ఎస్.సంధ్య పలువురు సభ్యులు పాల్గొన్నారు.

రేపు అమరావతిలో జాబ్ మేళా

తాడికొండ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి.. శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏపీ సీఆర్డీయే సౌజన్యంతో గురువారం ఉదయం 10 గంటల నుంచి తుళ్లూరులోని సీఆర్డీయే స్కిల్ హబ్ కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించనున్నారని ఏపీ సీఆర్డీయే కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ మేళా ద్వారా ఫ్రెషర్స్‌తో పాటు వృత్తి అనుభవం ఉన్న వారితో 5 కంపెనీలలో పలు టెక్నికల్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారని తెలిపింది. జాబ్ మేళాలో పలు కంపెనీలు పాల్గొననున్నాయని.. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులు అమరావతి, విజయవాడతో పాటు ఎంపిక చేసిన ప్రాంతాలలో పని చేయాల్సి ఉంటుందని.. పూర్తి వివరాలకు శంకర్ 98484 24207.. శ్రీకర్ 99634 25999 నంబర్లను సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలపాలి

- వైఎస్ జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారు
- అదే ప్రజలను చంద్రబాబు మోసం చేశారు
- వైఎస్సార్ సీపీ తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు



కరపత్రాలు ప్రదర్శిస్తున్న వజ్రబాబు, జెడ్పీటీసీ కత్తిరేణమ్మ, నాయకులు

ఫిరంగిపురం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అండగా నిలవాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) అన్నారు. మండల కేంద్రంలోని తమ్మా ఎన్‌క్లేవ్ ఫంక్షన్ హాలులో మంగళవారం బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వజ్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోవడంతో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందున్నారని తెలిపారు. అదే ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందేందుకు వీలుగా వాలంటీర్ల వ్యవస్థను నెలకొల్పి, సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో మంచి జరిగేలా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు.

బాబు మోసాలను ఎండగట్టాలి..

కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి వివరించాలని నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇందుకు బాధ్యతగా పనిచేయాలన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కరపత్రాలను ప్రదర్శించారు. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఏ విధంగా స్కాన్ చేయాలి.. ఆ కుటుంబానికి ఎంత నష్టం జరిగిందో తెలియజేసే విధానాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పట్టణ అధ్యక్షుడు కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, డి.సురేష్, పెరికల చిన్నా, బి.అంజిరెడ్డి, జి.కోటేశ్వరరావు, ఎం.రాయప్ప, పి.సాగర్, కె.ప్రవీణ్‌రెడ్డి, ఆర్,రంజన్‌బాబు, పి.వెంకట్రామిరెడ్డి, డి.నరేంద్ర, హేమలతారెడ్డి, కె.లింగారావు, సీహెచ్.రామమోహన్‌రెడ్డి, కె.దెబేరా, కె.బ్రహ్మారెడ్డి, షేక్.



సమావేశంలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న నాయకులు, కార్యకర్తలు

జుబేర్, షేక్.మస్తాన్‌వలి, సయ్యద్ సైదులు, ఎస్‌కే మీరా, టి.కృష్ణ, డేవిడ్, వై.ఆశీర్వాదం, చిన్నయ్య, బి.సాల్‌మన్, వెంకట్రావు, తిరుపతయ్య, ఎం.గోపి, కె.సతీష్, కె.రాజు ఎ.శ్రీనివాసరెడ్డి, డి.బాబురావు, ఎ.శ్రీనివాసరావు, జి.ప్రతాప్‌రెడ్డి, ఒ.పిచ్చిరెడ్డి, జె.రవిబాబు, సీహెచ్ వినోద్, కె.ఫ్రాన్సిస్, పి.బిక్షాలు, కె.ప్రతాప్, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యను పరిష్కరించాలి



కార్మికులకు మద్దతు తెలియజేస్తున్న నాయకులు

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను ప్రభుత్వమే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 231 రోజులుగా కార్మికులు దీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆశీర్వాదం, సాంబశివరావు, ఇస్మాయిల్, హగ్గయ్య, కార్మికులు నవనీతమ్మ, రమణమ్మ, శారదమ్మ, రిబ్కా, కాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని వేముల దుర్గారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద హాజరైన కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా తీసుకున్న ఒప్పందాల జీవోలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, సీఐటీయూ రాజధాని డివిజన్ నాయకులు ఎం.రవి, రూరల్ నాయకులు పల్లె కృష్ణ, డేవిడ్, సంతోషం, కార్మికులు వెంగమ్మ, సతీష్, రాంబాబు, అనూష, శశికళ, శ్రీలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'లో రైతులకు అవగాహన



రైతులకు సలహాలు ఇస్తున్న అధికారులు

మంగళగిరి: పెదవడ్లపూడి వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని రైతులు అధిక దిగుడబడులు సాధించేలా కృషి చేయాలన్నారు. కౌలు రైతులంతా వీఆర్వోల ద్వారా కౌలు రైతు కార్డులు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శైలజారాణి, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: మండలంలోని రేపూడి, నుదురుపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏవో వాసంతి మాట్లాడుతూ.. పత్తిలో సమగ్ర సస్యరక్షణ ద్వారా గులాబీరంగు కాయ తొలుచు పురుగును నివారించుకోవచ్చని చెప్పారు. పొగాకులో లద్దె పురుగు నివారణకు పొలంలో అక్కడక్కడా ఆముదం విత్తనాలు వేసుకుని తరువాత వాటి ఆకులపై వచ్చే పొగాకు పురుగును అంచనా వేయాలని చెప్పారు. పత్తి పొలంలో నాలుగు వైపులా జొన్న పైరు వేసుకోవాలని.. దీని ద్వారా తెల్లదోమను నివారించవచ్చని తెలిపారు. అనంతరం విత్తన శుద్ధి విధానం గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో విస్తరణాధికారి షేక్ సుబాని, వ్యవసాయ సహాయకులు సాంబశివరావు, నాగేశ్వరరావు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

దుగ్గిరాల: రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతులను పాటించి అధిక దిగుబడులను పొందవచ్చునని తెనాలి ఏడీఏ కె.రాజకుమారి అన్నారు. మంగళవారం దుగ్గిరాల మండలం పెదపాలెం, శృంగారపురం గ్రామాలలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏవో విజయబాబు, వీఏఏ రైతులు పాల్గొన్నారు.



విత్తన శుద్ధి విధానం వివరిస్తున్న ఏవో వాసంతి

మానవహారంగా మున్సిపల్ కార్మికులు



మానవహారంగా ఏర్పడిన కార్మికులు

మంగళగిరి టౌన్: ఇంజినీరింగ్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె మంగళవారం నాటిని 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డుపై మానవహారం నిర్వహించారు. మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేసిన అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, ఎం.రవి, పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీలు కార్మికుల సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, కె.గోపి, కేదారనాథ్, ప్రకాష్, సాంబశివరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అత్యుత్సాహం..

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట, గౌతమ బుద్ధ రోడ్డుపై కార్మికులు మానవహారం చేపట్టగా పోలీసులు రంగప్రవేశం చేసి అనుమతి లేదంటూ కార్మికులను నెట్టివేయడానికి ప్రయత్నించారు. దీంతో సీఐటీయూ నాయకులు, ఫెడరేషన్ నాయకులు పోలీసులతో మాట్లాడారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహించాలి



రెక్టార్ ఆచార్య కె.రత్నాషిలామణి, రిజిస్టర్ ఆచార్య జి.సింహాచలంలను సత్కరిస్తున్న వీసీ ఆచార్య కె.గంగాధర్

పెదకాకాని(ఏఎన్‌యూ): ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహించి యూనివర్సిటీని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లాలని వర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధర్ కోరారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ పరిపాలన భవన్‌లో రెక్టార్ ఆచార్య కె.రత్నాషిలా మణి, రిజిస్టర్ ఆచార్య జి.సింహాచలం అధికారం చేపట్టి ఏడాది అయిన సందర్భంగా మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. వికాస అధ్యక్షులు నీలపు ప్రసాద్, కార్యదర్శి జవాజి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులను శాలువాలు, పూల బొకేలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కంచర్ల గంగాధర్ మాట్లాడుతూ.. ప్రైవేటు యూనివర్సిటీలకి దీటుగా యూనివర్సిటీని ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ త్రిమూర్తిరావు, డీన్ రవికుమార్, ఉద్యోగులు ఎడ్ల రాధాకృష్ణ, లావు రాంబాబు, వికాస మాజీ సెక్రటరీ నేలపాటి నాగేశ్వరరావు, అసిస్టెంట్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వెంకటేశ్వర్లు, వికాస నాయకులు నాగరాజు, శశి, ఆనంద్, వెంకటేష్, యేషయ్య, వెంకటేశ్వర్లు, టైం స్కేల్ ఎంప్లాయిస్ అధ్యక్షులు జేమ్స్, కార్యదర్శి బి.శ్రీనివాసరావు, దినసరి ఉద్యోగుల కార్యదర్శి నీలకంటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ బురదగుంట రత్తయ్య, నేలపాటి రమేష్‌బాబు, జాయింట్ సెక్రెటరీ శాంతిశ్రీ, వెంకటకృష్ణ, ఆయా పేషిల్లోని సిబ్బంది పాల్గొని అభినందనలు తెలియజేశారు.

కేరళ మాజీ సీఎం అచ్యుతా నందన్ మృతికి సంతాపం



దుగ్గిరాల: కేరళ రాష్ట్రాన్ని ఆధునిక రాష్ట్ర స్థాయికి అభివృద్ధి పరిచిన అచ్యుతా నందన్ మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని సీపీఎం కార్మిక నాయకులు జెట్టి బాలరాజు అన్నారు. మంగళవారం దుగ్గిరాల పార్టీ కార్యాలయంలో కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతా నందన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ.. అచ్యుతా నందన్ తన రాజకీయ వైఖరిలో ఎన్నడూ రాజీ పడలేదని అన్నారు. కార్యక్రమంలో వై.బ్రహ్మేశ్వర రావు, బి.అమ్మి రెడ్డి, సీహెచ్ శ్రీహరి, బి.ఏసుపాదం, నాగేశ్వరరావు, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం పూర్వపు పోలిట్ బ్యూరో సభ్యులు వీఎస్ అచ్యుతానందన్‌కు సీపీఎం నాయకులు నివాళులర్పించారు. మంగళవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జొన్న శివశంకరరావు, పార్టీ పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పల్లె కృష్ణ, వేముల దుర్గారావు, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మేరీ, గోపాల్‌రెడ్డి, రామారావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో న్యూరాలజీ వైద్య సేవలు

తాడికొండ: ప్రముఖ న్యూరాలజీ వైద్యులు, గుంటూరు మెడికల్ కళాశాల వైద్యులు డాక్టర్ సుందరచారి తాడికొండలో మెడికల్ కళాశాల అనుబంధంగా కొనసాగుతున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రజలకు న్యూరాలజీ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా 73 మంది రోగులకు పలు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలకు న్యూరాలజీ సంబంధిత రోగాల కోసం అవసరమైన సేవలను నిరంతరంగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న డా.స్నేహ, డా.అపూర్వలు రోగ కారకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పొన్నెకల్లు వైద్యాధికారి డా.భార్గవ్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జ్, డెప్యూటీ సివిల్ సర్జన్ డా.నళిని, డెప్యూటీ సివిల్ సర్జన్ డా.కృష్ణనాయక్ పాల్గొన్నారు.

ఆగస్టు 2న సర్వసభ్య సమావేశం

తాడికొండ: ఆగస్టు 2వ తేదీన తాడికొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.సమతావాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

వేరువేరు ఘటనల్లో ఇద్దరు యువకులు బలవన్మరణం

- భార్యపై కోపంతో ఉరి వేసుకుని ఒకరు
- అప్పుల బాధ తాళలేక మరొకరు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెనుమాక, చిర్రావూరులో వేరువేరు కారణాల వల్ల ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఆలస్యంగా వెలుగు చూశాయి. తాడేపల్లి పోలీసులు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. పెనుమాకలో ఫొటో గ్రాఫర్ వృత్తి చేస్తూ జీవిస్తున్న చరణ్(21) అదే గ్రామానికి చెందిన చిన్నారిని 9 నెలల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరు తరచూ గొడవలు పడుతున్నారు. ఈనెల 19వ తేదీన జరిగిన గొడవ కారణంగా చిన్నారి ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. దీంతో చరణ్ ఇంట్లో ఉరి వేసుకున్నట్లు బంధువులు గుర్తించారు. దుగ్గిరాల మండలం పెరికలపూడిలో ఒంటరిగా నివాసం ఉంటున్న తోట వెంకటేష్(22) అప్పు ఇచ్చిన వారి వేధింపులు తాళలేక రెండు రోజుల క్రితం చిర్రావూరులోని పంట పొలాల్లో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనపై మృతుడి మేనమామ శివగంగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చలేం



క్యూఆర్ కోడ్‌ను ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- బహిరంగంగానే మాట్లాడుతున్న కూటమి నేతలు
- ప్రజలు ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నారు
- వైఎస్సార్‌సీపీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి

తాడేపల్లి రూరల్: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయ్యే సరికి తమ నిజస్వరూపం బట్టబయలు అయ్యిందని.. సీఎం చంద్రబాబు మరోసారి ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి(డీవీఆర్) అన్నారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం 20వ వార్డులో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వేమారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏడాది గడవక ముందే ఇచ్చిన హామీలను అమలు చేశామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా నామమాత్రంగా ఒకటి, రెండు సంక్షేమ పథకాలను అమలు చేసి చేతులు దులుపుకొందని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో ఉన్న పలువురు ప్రజాప్రతినిధులు సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాలని ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

కూటమి నాయకులను ప్రజలు నిలదీస్తారు..

ఎన్నికలకు ముందు ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ అంటూ బాండ్లు పంచిన కూటమి నేతలు ఇప్పుడు ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ మోసాలు గ్యారెంటీ అని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వేమారెడ్డి అన్నారు. రానున్న కాలంలో ప్రజలే స్థానిక నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులను నిలదీస్తారని తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కూటమి నేతలను మహిళలు నిలదీస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు తిరుమలశెట్టి సురేంద్ర, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాలసాని దేవసుందరం (అనిల్) ఉపాధ్యక్షులు జీలగ పెదగాలయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

తాడేపల్లి రూరల్: ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఐటీ, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో 50 వేల మంది పనిచేసేందుకు అవకాశం ఉందని స్పష్టం ఆయన చేశారు. మంగళగిరిలోని వివిధ ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి రెండో విడతలో ఇళ్ల పట్టాల విషయంలో పనులను వేగవంతం చేయాలని సూచించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిన నీరు!



ఫిరంగిపురం మండలం వేమవరం వెళ్లే దారిలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో పాదచారులు, వాహనదారులు ఇటుగా వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు చేరిన నీరు సరిగా పారుదల లేకపోవడంతో సమస్యగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటిని తోడించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

- ఫిరంగిపురం

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మంగళగిరి: విద్యుత్ స్మార్ట్ మీటర్లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కమ్యూనిస్టు పార్టీ నాయకులు కోరారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను ప్రతి కుటుంబం వ్యతిరేకించాలన్నారు. సీపీఎం, సీపీఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో స్మార్ట్ మీటర్ల కారణంగా ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు. ఇప్పటికే ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలను దోచుకుంటున్న ప్రభుత్వం ఇప్పుడు స్మార్ట్ మీటర్ల పేరుతో దోపిడీ చేసేందుకు కుట్ర పన్నిందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాశం రామరావు, చిన్ని తిరుపతయ్య, పిల్లలమర్రి నాగేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, ఉడతా శ్రీనివాసరావు, ఎస్.చెంగయ్య, జేవీ రాఘవులు, వై.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించడానికి వస్తే వినియోగదారులు ప్రతిఘటించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అన్నారు. మంగళవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో సీపీఎం, సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వీవీ జవహర్‌లాల్ అధ్యక్షత వహించగా.. ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు పాల్గొని మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులకు పెద్ద ప్రమాదం ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నందం బ్రహ్మేశ్వరరావు, జేవీ రాఘవులు, వై.కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

పని భారాన్ని తగ్గించాలని కోరుతూ వినతి

మంగళగిరి టౌన్: అంగన్‌వాడీలపై పని భారాన్ని తగ్గించాలని కోరుతూ మంగళవారం సీడీపీవోనకు యూనియన్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. అన్ని యాప్‌లకు కలిపి ఒకే యాప్‌గా తీసుకురావాలని గత ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. అంగన్‌వాడీలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సీడీపీవోనకు వినతిపత్రం అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి హేమలత, గౌరవ అధ్యక్షులు వేముల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.